# WOMEN'S DAY CELEBRATIONS on 4-3-22

Imagine a gender equal world. A world free of bias, stereotypes, and discrimination. A world that's diverse, equitable, and inclusive. A world where difference is valued and celebrated. Together we can forge women's equality

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి







### పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, మార్చి 06: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. ఆదివారం పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. ఇందిరాదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ , మహిళ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురోగతిలో ఉండాలంటే అక్షరాస్యత సాధించాలని తెలిపారు. కుటుంబ నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలని , ఆర్థికంగా, సామాజికముగా , రాజకీయముగా ముందడుగు వేయాలన్నారు. అప్పుడే మహిళాసాధికారత సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. ఇందిరాదేవి మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో సమాన అవకాశం కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.

**చైర్పర్సన్, మహిళ కౌన్సిలర్ల కు ఘన సన్మానం....**

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజి అధ్యాపక బృందం, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ ఇందిరాదేవి ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మహిళ కౌన్సిలర్లు గొర్రె స్రవంతి, నల్లెల జ్యోతి, పసుల లావణ్య రమేష్, ఠనిగరపు రజనీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ముఫినా పాతిమాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ కుమారస్వామి, డాక్టర్ రాజయ్య, డాక్టర్ ఓదేలు, డాక్టర్ నవీన్, డాక్టర్ రవికుమార్, అనిల్ కుమార్, అశోక్, సుస్మిత, ఈశ్వర్, రమ్యశ్రీ, స్వప్న, సంజయ్ , సునీత తదితరులు పాల్గొన్నారు.

